ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 25
ఏప్రిల్ ,2024,పేజీలు 07





# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

## - ప్రజల ప్రాణాలకు చెలగాటం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రజల ప్రాణాలతో విద్యుత్ శాఖ అధికారులు చెలగాటం ఆడుతున్నారు.పట్టణంలో ఉద్యత్



ట్రాన్స్ఫార్మర్‌లు ఎలాంటి కంచె(ఫెన్సింగ్ )లేకుండా ఉండడం పట్టణ ప్రజలను భయ బ్రాంతులకు,ఆందోళనకు గురిచేస్తుంది.పట్టణంలో ట్రాన్స్ఫార్మర్‌లు అన్ని దాదాపు జన వాసలలో,రహదారికి పక్కనే,పాఠశాల ఏరియా,దేవాలయాల సమీపంలో, నిత్యం జనాలుతో రద్దిగా ఉండే ప్రాంతాల్లోనే ఉండడంతో ట్రాన్స్ఫార్మర్‌లకు ఎలాంటి సెక్యూరిటీ కంచె ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినటుగా కనిపిస్తుంది.విద్యుత్ లైన్లు మరమ్మతు చేయడానికి వెళ్లిన అధికారులు ఎల్సీ తీస్కొని ట్రాన్స్ఫార్మర్‌ల దగరికి వెళ్లినప్పుడు ప్రమాదకరంగా ఉన్నాయని గుర్తించిన ఎలాంటి చేర్యలు చెప్పటంకపోవటం బాధాకరం.ఇప్పటికైనా జిల్లా విద్యుత్ అధికారులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకొని ఫెన్సింగ్ లేని ట్రాన్స్ఫార్మర్‌లకు కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మత్తు పదార్ధాల వినియోగం యువత భవితకు నిరోధకం

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్ :**
మత్తు పదార్ధాలు, మద్య పానీయాల వినియోగం యువత భవిష్యత్తుకు నిరోధకమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. అశోక్ కుమార్,మంచిర్యాల,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు,హరికృష్ణ, అబ్కారీ,మద్యపాన నిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజ, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమాధికారి కె. చిన్నయ్య,




డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందనలతో జిల్లాలో మత్తు పదార్ధాల నియంత్రణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
తరువాయి...2లో

# రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



వివరాలు2లో

# లోక్ సభ ఎన్నికల పోలింగ్ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి


## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఆసిఫాబాద్ ప్రతినిధి 24ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్
లోక్ సభ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. తరువాయి...5లో




# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ప్రాంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**
అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ప్రాంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టనున్న పనులపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా జిల్లాలోని 672 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, త్రాగునీటి సౌకర్యాల కల్పన, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, స్లాబ్ ల మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, సౌర ఫలకాల ఏర్పాటు, ఇతర మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తాగునీటికి సంబంధించి రెండు ట్యాప్ ల ద్వారా ఫిల్టర్ నీటిని అందించాలని అన్నారు. నీటి అవసరాల కోసం అన్ని పాఠశాలల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు తీసుకోవాలని, అవసరమైన పాఠశాలల్లో బోర్లు వేయించాలని సూచించారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతి గదుల్లో బోర్డు పైన, కిటికీల దగ్గర ట్యూబ్ లైట్లు అమర్చాలని, రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. వరండాలో ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటుతో పాటు పాఠశాల నేమ్ బోర్డు వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిధులు వృధా చేయకుండా అవసరమగు పనులు మాత్రమే చేయాలని ఆదేశించారు. కిటికీలు, తలుపులు మరమ్మత్తులు ఉంటె చేపట్టాలని పనుల్లో నాణ్యమైన సామాగ్రిని ఉపయోగించాలని సూచించారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పనులు ప్రారంభించడానికి ముందు, పనులు పూర్తి అయిన తరవాత ఫొటోలతో కూడిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు 25 శాతం నిధులు కేటాయించామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లను ఈజీఎస్ కింద చేపట్టాలని సూచించారు. జిల్లాలోని కెజీవీబీ లు, టీఎస్ డబ్ల్యు ఆర్ జె సి పాఠశాలలలోను పనులను చేపట్టాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నీ మండల స్థాయి అధికారులంతా సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయ లక్ష్మి, డీఈఓ రవీందర్ రెడ్డి,




ఇంజనీరింగ్ అధికారులు శంకరయ్య, అశోక్ కుమార్, ఎం పి డిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం
## యువత భవితకు నిరోధకం
### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మద్యానికి, మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం



చేసుకుంటున్నారని, జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ, అటవీ,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. పోలీసు శాఖ అధికారులు మాదక ద్రవ్యాలు,గంజాయి అక్రమ రవాణా జరుగకుండా జిల్లాలో తనిఖీలు చేపట్టాలని,పోలీసు,అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పట్టణాలలో గంజాయి సరఫరాపై నిఘా నిర్వహించాలని, అటవీ ప్రాంతంలో గంజాయి సాగు జరుగకుండా దృష్టి సారించాలని తెలిపారు. ఆబ్కారీ,మద్యనిషేధ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి తగు శిక్షణ ఇచ్చి తనిఖీలు చేపట్టాలని, రైల్వే రక్షణ దళం అధికారుల సమన్వయంతో రైళ్లలో సరఫరా జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసి సెప్టెంబర్-2023 నుండి ప్రతి నెల ఆఖరి పని రోజున ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రైవేట్ కళాశాలల్లో మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మాదక ద్రవ్య నిరోధ ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని తెలిపారు. జూన్ మొదటి / రెండవ వారంలో డిగ్రీ కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్, యాంటీ నార్కొటిక్స్, ట్రాఫిక్ సంబంధిత అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు కమిటీ ద్వారా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల సాగుపై మాదర ద్రవ్యాల చట్టం-1985 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేసే వారికి 20 సం.ల జైలు శిక్షణ, 2 లక్షల రూపాయల జరిమానా,అవసరం అయితే మరణ శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని, పట్టణ ప్రాంతాలు, కాలనీలు, పాఠశాలలు, హోటళ్ళు, విక్రయ ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్వర్ధన్, సెంట్రల్ జి.ఎస్.టి.పర్యవేక్షకులు రాజేంద్రప్రసాద్ మీన, విద్య, వైద్య, అటవీ,పోలీసు,వ్యవసాయ,సాంఘిక, ఆదాయ పన్ను, రెవెన్యూ శాఖలఅధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతం పెంపొందించే విధంగా అవగాహన కార్యక్రమాలు
### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్ :** లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగనున్న ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా జిల్లా వ్యాప్తంగా స్వీప్ యాక్టివిటీస్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 002 - చెన్నూర్ (ఎస్.సి.), 003- బెల్లంపల్లి (ఎస్.సి.),004- మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన






అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లను నియమించడం జరిగిందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 18న లోక్సభ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల నాటి నుండి 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సమీకృత కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నం.1950తో పాటు కంట్రోల్ రూమ్ నం.08736-250501ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో దినపత్రికలు,శాటిలైట్/కేబుల్ ఛానళ్ళలో రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థుల సంబంధిత ప్రకటనల ప్రచురణ, ప్రసారం కొరకు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, వివిధ మొబైల్ నెట్వర్క్ల వచ్చే బల్క్ ఎస్.ఎం.ఎస్.లు,బల్క్ వాయిస్ మెసేజ్ కు సంబంధించి ఆయా మొబైల్ నెట్వర్క్ ప్రతినిధుల సమన్వయంతో వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మే 13న జరుగనున్న లోక్సభ ఎన్నికల పోలింగ్లో జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఈ క్రమంలో స్వీప్ విభాగం ద్వారా కళాజాత ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ - స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, కంట్రోల్ రూమ్, జిల్లా గ్రీవెన్స్ సెల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, సెక్టార్ అధికారులు, అదనపు అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, 125 శాతం కంట్రోల్ యూనిట్లు, 139 శాతంవి.వి. ప్యాట్లు కేటాయించడం జరిగిందని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, మూత్రశాలలు, ర్యాంప్ సౌకర్యాలతో పాటు వేసవి అయినందున ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, మెడికల్ కిట్, వాలంటీర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, 85 సం.లవయస్సు పైబడిన వయోవృద్ధులు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా హోం ఓటింగ్ అవకాశం కల్పించడంజరిగిందని తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే అంశాల నియంత్రణపై పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని,సి-విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. లోక్ సభఎన్నికలు-2024లో పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా అన్ని శాఖల అధికారులు, ఎన్నికల అధికారులు, మీడియా ప్రతినిధులు.తమ వంతు కృషి చేసి పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగేలా సహకరించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి జె.శారద, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్

**మంచిర్యాల,ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం నస్పూర్ మండలం సీతారాంపల్లిలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం నీడ, త్రాగునీరు సౌకర్యాలతో పాటు ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**



గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు కానీ, పిల్లలు కానీ, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్కు 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా ముత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన,స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు.

## ఆడ గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌట ముదిరాజ్ కులస్తులు



**నేరడిగొండ, ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ మండలం కౌటా(బి ) గ్రామానికి చెందిన సుమారు 30 మంది పైగా ముదిరాజ్ సంఘ నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కండువ కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు ఆయన వెంట బ్లాక్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి ,సాయన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వాహనాల తనిఖీలు

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మంగనపల్లి క్రాస్ రోడ్ నీల్వాయి ప్రధాన రహదారిపై ఎస్సై శ్యామ్ పటేల్ బుధవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో తీసుకెళ్లే సరుకులను పరిశీలించారు. ఓటర్లను ప్రోలోబ పెట్టేందుకు ఏమైనా ఉచిత వస్తువులు, నగదు సరఫరా చేస్తున్నారా అని ఆరా తీశారు. అపరిచిత అనుమానిత వ్యక్తులు వాహనాలలో ఎక్కించుకోకూడదని సూచించారు. అనుమానిత వ్యక్తులుకనిపిస్తే 100 డైల్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు.



## జిల్లాలో ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

### - ప్రథమ సంవత్సరంలో 70 శాతం బాలికలు ఉత్తీర్ణత

### - ద్వితీయ సంవత్సరంలో 74 శాతం బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారు

**ఆదిలాబాద్ ,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

జిల్లావ్యాప్తంగా ఇటీవల కొనసాగిన ఇంటర్ పరీక్షలకు బుధవారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో



జిల్లావ్యాప్తంగా బాలికలదే పై చేయి కనబడుతుంది. ప్రథమ సంవత్సరంలో 70 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 74 శాతం బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారు.జిల్లా వ్యాప్తంగా 8551 మంది బాల బాలికలు మొదటి సంవ్సరం పరీక్షలు రాయగా,5220 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.అదేవిధంగా రెండవ సంవత్సరంలో 8320 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా,5470 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.నేరడిగొండ మండల కేంద్రంలోని కెజిబివి కళాశాలో ఇద్దరు అమ్మాయిలు.వంద శాతం ఫలితాలు సాధించినట్లు,ప్రత్యేక అధికారి రజిత తెలిపారు.ద్వితీయ



సంవ్సరం బైపిసి లో, జ.అంజలి 1000 మార్కులకు గాను 906 మార్కులు సాధించింది.అదేవిధంగా ఎంపిసి, లో ఈ.సుస్మిత 925 మార్కులు సాధించినట్లు,ఆమె తెలిపారు. నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ విభాగంలో పేల్యాడ్ హారతి 858 బైపీసీ విభాగంలో సముద్రాల అభినయ శ్రీ 900 సీఈసీ విభాగంలో జాదవ్ పృథ్వీరాజ్ 727 మార్కులు అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మౌనిక 368 అలాగే బైపిసి విభాగంలో అశ్విని 357, సీఈసీ విభాగంలో లింగు 359 మార్కులు సాధించడం జరిగింది ద్వితీయ సంవత్సరంలో 130 మంది విద్యార్థిని విద్యార్థులకు 117 మంది ఉత్తీర్ణత అలాగే ప్రథమ సంవత్సరంలో 132 మందికి 87 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శబాన తరన్నుమ్, పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం,విద్యార్థులు,అభినందించారు.

## తలమడుగు ఇంటర్ ఫలితాల్లో వీరే టాపర్లు

**తలమడుగు,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా తలమడుగు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బి.జస్వంత్ 929, జి.హారిక 919 సాధించి పేపర్లుగా నిలిచారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫస్ట్ ఇయర్ శ్రావణి 424, వాణిశ్రీ 434 సెకండ్ ఇయర్ శాలిని 928, యోగిత 910, వీరు పుట్టిన ప్రసాదించి కళాశాలకు మంచు పేరును తీసుకొచ్చినందుకు కళాశాల సిబ్బంది లెక్చరర్లు మరియు వాళ్ళ అమ్మ నాన్నలు స్నేహితులు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ వాళ్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు వెల్లి వెతుతున్నాయి. టాపర్లుగా నిలిచిన విద్యార్థులు ఈ మార్కులు రావడానికి మా లెక్చరర్లు ఎంతగానో కృషి చేశారని వారికి ఎప్పుడు మేము రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



## ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల



**భైంసా,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాలలో అద్భుత ఫలితాలను సాధించి డివిజన్ స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.ఎంపీహెచ్డబ్ల్యు(ఫిమేల్) సెకండ్ ఇయర్ ఫలితాల్లో కె.అమూల్య 904 మార్కులు, సిహెచ్.లక్ష్మి 886 మార్కులు,ఎంపీహెచ్డబ్ల్యు(ఫిమేల్) మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్.ప్రతిక్ష 453 మార్కులు,జె.కిరణ్ 445 మార్కులు,ఎం.ఎల్.టి సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఎస్.కె.ఆర్బాత్ 818 మార్కులు,కె.అతిశ్ 778 మార్కులు,ఎం.ఎల్.టి మొదటి సంవత్సరం ఫలితాల్లో సయ్యద్ సయాన్ 415 మార్కులు,వి.వికాస్ 343 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముష్కం ప్రసన్న రాణి,కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## ఎంపీ అభ్యర్థి నామినేషన్ మహోత్సవానికి బయలుదేరిన భాజపా నాయకులు

**కాగజ్నగర్ టౌన్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గిడం నాగేష్ నామినేషన్ మహోత్సవానికి సిరిపూర్ నియోజకవర్గ భాజపా నాయకులు బుధవారం ఉదయం స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరారు. ఇట్టి ర్యాలీని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆదిలాబాద్ చేరుకొని ఎమ్మెల్యే హరీష్ బాబు తో పాటు భాజపా నాయకులు కలెక్టరేట్ ఆఫీసులో ఎంపీ అభ్యర్థి గెడం నాగేష్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం నాగేష్ ప్రథమ స్థానంలో ఉండాలని బిజెపి స్థానాలు 400 స్థానాలు పైబడి వచ్చి మళ్లీ మోడీ ప్రధానమంత్రి కావాలని దీనికి ప్రజలు ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపాలని కోరుతున్నామని ఈ సందర్భంగా అన్నారు.



## బండి కొమ్మయ్య యాదవ్ తొమ్మిదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 24 సూర్య మేజన్ న్యూస్**

బండి కొమురయ్య యాదవ్ 9 వర్ధంతి ని బెల్లంపల్లి పట్టణంలోని 13వా వార్డు గాంధీ నగర్ ఏరియా లో అతని సమాధి వద్ద అతని భార్య లింగమ్మ ,అతని కుమారులు బండి రాజ్ కుమార్ యాదవ్ ,బండి తిరుపతి యాదవ్, బండి సదనందం యాదవ్ ,బండి ప్రభాకర్ యాదవ్ వారి కుమార్తెలు నగనవేని కమల,మేకల రాజేశ్వరి, నగనవేని పద్మా మరియు వారి అల్లుళ్లు వారి కొడళ్లు మనవళ్లు మనవారాళ్ళు కుటుంబ సభ్యులు అందరూ అతని సమాధి వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల మల్లయ్య టౌన్ ప్రెసిడెంట్, కంకట శ్రీనివాస్ మాజీ. టౌన్ ప్రెసిడెంట్, బండి లక్ష్మణ్ ఓబిసి- సి ఓ, చైర్మన్ సాయి కిరణ్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ర్,రవి కుమార్ ఎల్ ఎల్ బి, రాజా లింగు ఎస్ సి సి ఎల్,రవి టీచర్,శంకర్ కాంగ్రెస్ నాయకులు,శ్రవణ్, నరేష్ నాగన వేణి ఐలయ్య,నాగనవేణి గట్టయ్య,నాగనవేణి రవి కుమార్,నాగన వేణి చంద్రయ్య, నాగనవేణి క్రిష్ణయ్య, రాజన్న కోట, గంగుల విరేశం,పెద్ది రాజన్న,సెగ్గం రవికుమార్, వడ్ల రాజయ్య,దేవా బాపు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



**లక్షట్ పేట,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఉత్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక షెడ్డు నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక షెడ్డు నిర్మించాలని లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వివిధ పనుల రీత్యా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల ఎండలో ప్రయాణాలు సాగిస్తారని, వారికి మానవత్వంతో అలోచించి షెడ్డు నిర్మించాలన్నారు. ఎండ దెబ్బ తగలకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణం నేటినేటికి పెరుగుతుందని కానీ ఇంతవరకు పర్మినెంట్ షెడ్డు నిర్మించక పోవడం శోచనీయమన్నారు. ఇంకా ఎన్టీఆర్ చౌక్ (కరీంనగర్ చౌరస్తా )లో కూడా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున ఆర్టీసీ వారు, మున్సిపల్ వారు సంయుక్తంగా తగు చర్యలు చేపడితే బాగుంటుందన్నారు. అంబేద్కరిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతామని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. అనివార్య కారణాల వలన షెడ్డు నిర్మాణం ఆలస్యం అయిందన్నారు. 24 గంటలలోపు తమ సిబ్బందితో షెడ్డు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, తొగరు ఏసన్న, మహేష్, ప్రశాంత్, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డ్ రెన్యువల్ చేసుకోవాలి

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి లో పని చేసి రిటైర్ అయి సిపిఆర్ఎమ్ఎస్ (ఎన్.ఈ) మెడికల్ కార్డ్ కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారి భార్యలు శ్రీరాంపూర్ ఏరియాలో దాదాపు 973 మంది, గత సంవత్సరం నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించలేదని, వారు ఆన్లైన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకొని వైద్య సేవలకు ఇబంది కలగకుండా చూసుకోవాల్సిందిగా శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ డీజీఎం ఒక ప్రకటనలో కోరారు.

## బెల్లంపల్లి ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన ఆటో యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్

**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 24 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మంద రవికుమార్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మిడిశెట్టి రాజ్ పటేల్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం చాలా సంతోషకరమైన విషయం కానీ ఒక వర్గానికి మేలు చేసి మరొక వర్గం ఆటో డ్రైవర్లు ఆటోనే నమ్ముకొని ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అందించినప్పటి నుండి మహిళలు ఆటోలలో ఎక్కడ మానేసి ఆర్టీసీ బస్సులలో వెళ్లడం వలన ఆటోలకు కిరాయిలు లేక కుటుంబ పోషణ,ఇంటి అద్దె, కరెంటు బిల్లు ,స్కూల్ ఫీజులు కట్టలేక ఆటోడ్రైవర్లు అసంతృప్తితో ఇప్పటికీ 40 మందికి పైన ఆటో డ్రైవర్లు సూసైడ్ చేసుకొని మరణించారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి, రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉపాధిని కల్పించాలని, మరణించిన ఆటో డ్రైవర్లకు 25 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని, మిగతా ఆటో డ్రైవర్లను కాపాడుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉం. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్నారు .ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట దాటి నాలుగు నెలలు అయినప్పటికీ ఉపాధి కోల్పోయి ఆటో ఫైనాన్స్ రోజువారి ఫైనాన్స్ కట్టలేక కుటుంబ కుటుంబాన్ని పోషించుకునే దారి లేక ఆటోనే వృత్తిగా ఎంచుకొని వేరే పని చేయలేక జీవితం మీద విరక్తి పుట్టి 50 మంది ఆటో కార్మికులు చనిపోయిన, ఆటో డ్రైవర్ల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మాట్లాడడం లేదు , ప్రతిపక్షాలు ఆటో డ్రైవర్ల గురించి నోరు విప్పడం లేదు, నాలుగు నెలలు గడిచిన ఆటో డ్రైవర్‌కు పరిస్థితి ఎట్లా ఉంది అని అడిగిన నాయకులు లేరు ,ఆటో డ్రైవర్‌కు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఇవ్వలేదు ,ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. ఆటో డ్రైవర్లు అసంతృప్తితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అంతా ఒక జేఏసీగా కూటమై రానున్న పార్లమెంటు ఎలక్షన్లలో మా హక్కులను సాధించుకొనుటకు 50 సంవత్సరాలు పైబడి ఉన్న ఆటో డ్రైవర్లకు 30 సంవత్సరాల ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సీనియార్టీ పైబడి ఉన్న ఆటో డ్రైవర్‌కి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ పెన్షన్ అమలు చేయాలి. ఆటో డ్రైవర్ రోడ్ యాక్సిడెంట్ , అనారోగ్యంతో చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆటో బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయాలి. ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఆటో డ్రైవర్ కులాన్ని గుర్తించిమహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవర్‌కు ఇల్లు మంజూరు చేయాలి. ఆటో డ్రైవర్‌కు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ప్రైవేట్ ఫైనాన్స్‌ల వేధింపులు అధిక వడ్డీ వసూళ్లు అరికట్టాలి.పలు డిమాండ్లతో ముందుకు వెళ్తున్నాం. మంచిర్యాల జిల్లా ఎయిట్ మెన్ కమిటీ జిల్లా ఇన్చార్జులు కట్ట రామ్ కుమార్ పొట్ట మధుకర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి



నియోజకవర్గలోని ప్రతి మండలం ఎమ్మార్వోలకు బుధవారం వినతి పత్రం అందజేసిన బెల్లంపల్లి ఆటో యూనియన్ మరియు జేఏసీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ కట్ట రామ్ కుమార్ మరియు మంచిర్యాల జిల్లా 8 మాన్ కమిటీ జిల్లా ఇన్చార్జ్ కట్ట రామ్ కుమార్ పొట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ గౌస్ ఆటో డ్రైవర్లు అండ్ ఓనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ లు కట్ట రామ్ కుమార్ పొట్ట మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు లేని వధువుకు అన్ని తామే అయి వివాహం చేసిన ఆదర్శ దంపతులు



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో శ్రీమన్నారాయణ జెట్ భవన్లో గీత సంతోష్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని వధువుకు మేమున్నామంటూ ముందు నిలబడి అన్ని బాధ్యతలు వహించి వివాహం చేశారు. నూతన వధూవరులు పావని విక్రమ్ దంపతులకు స్థానిక విశ్వనాథ స్వామి దేవస్థానం ప్రధాన పూజారి సంఘనభట్ల నరహరి శర్మ,శ్రావణ్ కుమార్ శర్మ పురోహితుల ఆశీర్వాదం తో వివాహం శాస్త్రృతంగా జరిగింది. ఈ వివాహంలో న్యాయవాదులు కొట్టే నటేశ్వర్ ,పేరం అలేఖ్య దంపతులు,గుండేటి రూప శ్రీనివాస్ దంపతులు,గొర్రె భాగ్యలక్ష్మి,రాజు దంపతులు,గాండ్ల తెలికుల సంఘం సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

### మంచిర్యాల రేడియో ఆధ్వర్యంలో
## రేడియో జాకి కోర్సులు ప్రారంభం

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 28 నుండి మంచిర్యాల రేడియో ఆధ్వర్యంలో రేడియో జాకి కోర్సులు ప్రారంభిస్తున్నామని ఆ సంస్థ నిర్వాహకులు




మాధవరపు శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేడియోజాకీ, యాంకరింగ్,బ్రాడ్ కాస్టింగ్, యూట్యూబ్, పబ్లిక్ స్పీకింగ్,వాయిస్ ఓవర్,డబ్బింగ్,ఇమిటేటింగ్,స్టోరీ టెల్లింగ్, డ్యాన్స్ కోర్సులలో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఆయా విభాగాల్లో ఆదివారం జిల్లా కేంద్రంలోని అభ్యాస పాఠశాలలో విద్యార్థులకు ఆడిషన్స్ నిర్వహించగా 30 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని ప్రత్యేకించి హైదరాబాది ఫిల్మ్ అకాడమీ సి ఈ ఒ ఆర్ జె విఅరుణ్ సాయి క్లాసులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వేసవిలో విద్యార్థులకే కాకుండా అందరికీ ఈ నైపుణ్య శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆసక్తిగల వారు సెల్ నెంబర్ 9703610719ను సంప్రదించగలరని కోరారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు

**నేరడిగొండ., ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండమండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు ఎంపీసీ విభాగంలో పే ల్యాడ్ హారతి 858 బైపీసీ విభాగంలో సముద్రాల అభినయశ్రీ 900 సిఇసి భాగంలో జాదవ్ పృథ్వీరాజ్ 727 మార్కులు సాధించారు ప్రతాప్ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మౌనిక 368 బైపీసీ విభాగంలో అశ్విని 357 సీసీ విభాగంలో లింగు 359 మార్కులు సాధించారు ద్వితీయ సంవత్సరంలో ఒక వంద ముప్పై మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక ఒక 117 మందిఉత్తీర్ణత సాధించారు అలాగే ప్రథమ సంవత్సరములు 132 మంది విద్యార్థులకు గాను 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారు ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.



## జొన్న పంటను ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న**



**బోథ్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని మార్కుఫెడ్ ఆధ్వర్యంలోని పి ఏ సి ఎస్ ద్వారా జొన్న పంటను కొనుగోలు చేస్తున్నా మార్కెట్ అధికారులు, అమ్ముకుంటున్నా రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుత ఈ యాసంగి (రబి ) లో తెల్ల జొన్న పంట ఒక ఎకరాకి దాదాపుగా 20 నుండి 25 క్వింటాల్లా వరకు పంట దిగుబడి వస్తుందని రైతుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 8 క్వింటాల్లా 85 కిలోలు కొనుగోలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ మన ఆదిలాబాద్ జిల్లాలో తెల్లజొన్న పంట గతంలో 38 వేల ఎకరాలలో సాగుచేస్తే ఈ ఏడాదిలో 62 వేల 623 ఎకరాలలో సాగుచేస్తున్నారు. మరొక పక్క కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర 3 వేల 180 ఉండడం ద్వారా రైతులు తెల్ల జొన్న పంటపై ఆసక్తి చూపుతున్నారు.మరొక పక్క ఆదిలాబాద్ జిల్లాలో 8 లక్షల క్వింటాళ్లకు పైగా జొన్న పంటదిగుబడి వస్తుంది. కానీ కౌలు రైతులు, పోడు వ్యవసాయం చేస్తున్నా రైతులను పరిగణలోకి తీసుకొని వ్యవసాయ శాఖ వారు,అమ్ముకునే సమయంలో అవకాశాలు కల్పించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్ షారుఖ్, రామకృష్ణ, భూమారెడ్డి, భూమన్న, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

**లోక్ సభ ఎన్నికల పోలింగ్ కొరకు**

## అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

మొదటి పేజీ తరువాయి..

బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ రోజున పూర్తిస్థాయిలో ఓటింగ్ జరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యచరణపై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు, క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని,ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ,పరిశీలన, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోలింగ్ వంటి అంశాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి,దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణ కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియతో పాటు పోలింగ్ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీకి చర్యలలో భాగంగా సిబ్బంది నుండి ఫారం 12 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, పోలింగ్



కేంద్రాలకు రాలేని దివ్యాంగులు,85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత గల వారి నుండి ఫారం 12 డి దరఖాస్తులు ద్వారా స్వీకరించడం జరిగిందని, ఇందు కొరకు బృందాలను ఏర్పాటు చేసి హోమ్ ఓటింగ్ లో పాల్గొనే ఓటర్లకు ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితాను అభ్యర్థులకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, ఈనెల 25 నుండి ఓటరు స్లిప్పుల పంపిణీకి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో కల్పించే మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక, షాడో పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని, రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో చేపడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మధుకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు దాడి బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత

**- అటవీ డివిజన్ అధికారి అప్పలకొండ**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జిల్లాలో ఏనుగు దాడికి గురై మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేయడం జరిగిందని అటవీ డివిజన్ అధికారి అప్పలకొండ తెలిపారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల అటవీ డివిజనల్ అధికారి కార్యాలయంలో పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా అటవీ డివిజన్ అధికారి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని పెంచికల్ పేట మండలంలోని బూరేపల్లికి చెందిన అల్లూరి శంకర్, కొండపల్లికి చెందిన కోరే పోషన్న లు ఏనుగు దాడిలో మృతి చెందారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. వన్యప్రాణులతో పాటు మానవ జీవితాల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని, ఏనుగుల ఆవాసాలు గుర్తించి జనావాసాలలోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏనుగులు అటవీ ప్రాంతాలలోనే ఉండే విధంగా త్రాగునీరు, ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా అడవిలో ఆక్రమణకు గురి అయిన అటవీ భూ ప్రాంతాన్ని స్వాధీనపర్చుకొని, వన్యప్రాణులకు ఆహారం అందించే విధంగా పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏనుగులు జనావాసాలలోకి వచ్చినప్పుడు తీసుకోవలసిన చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు, ప్రవర్తనా తీరుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ సమీప గ్రామాలలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీ ప్రాంతాలలో వన్యప్రాణుల రక్షణలో భాగంగా భద్రతా వాహనాలు, డ్రోన్లు, నైట్‌విజన్ పరికరాల ద్వారా వన్యప్రాణుల కదలికలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్, పెంచికల్ పేట, కర్జెల్లి అటవీ రేంజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**...అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన**

**కాగజ్ నగర్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (హరిజన వాడ), మండలంలోని జంబుగ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను బుధవారం ఉదయం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పన కోసం చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. పనులను నాణ్యత తో నిర్ణారించిన గడువు లోగా పూర్తి చేయాలని ఆయన టీఎస్ ఈడబ్ల్యు ఐడీఎస్ ఏఇ శరత్ ను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ, మున్సిపల్, విద్యశాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల ప్రకటనల ప్రచారానికి ఎంసిఎంసి అనుమతి ఉండాలి

### - మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సభ్యులతో సమీక్షా సమావేశం
### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్





**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

లోకల్ ఛానల్, దినపత్రికలలో రాజకీయ పార్టీల ప్రకటనల ప్రచారానికి ఎంసిఎంసి అనుమతి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం తన కలెక్టర్ ఛాంబర్ లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సభ్యులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చే చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్ ) గుర్తించాలని ఆదేశించారు. రోజువారీ గుర్తించిన చెల్లింపు వార్తల విలువ లెక్కగట్టి ఎన్నికల వ్యయ విభాగనికి రిపోర్టులను అందించాలని సూచించారు. క్రమం తప్పకుండా అన్ని వార్త పత్రికలను పరిశీలించాలని, ఎంసిఎంసి కమిటీ కి సంబంధిన అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ భుజంగ్ రావ్, డిపి ఆర్ ఓ విష్ణువర్ధన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు షేక్ హయత్, ముఖీమ్ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్యం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో చదువుతున్న ఈశ్వర్ రంజిత్‌కు సర్వేల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్ సంస్థాన్ నారాయణపూర్‌లో సీటు సాధించినందుకు వేదం పాఠశాల హెడ్మాస్టర్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రవీందర్ మాట్లాడుతూ వేదం పాఠశాలలో చదివి గురుకుల పరీక్షలు రాసిన విద్యార్థి కాండ్లి గ్రామానికి చెందిన బాబురావు నవనీత దంపతుల కుమారుడు ఈశ్వర్ రంజిత్ సర్వేల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సీటు సాధించినందుకు మోడల్ తో పాటు శాలువాతో ఘనంగా సత్కారం చేశారు రంజిత్ శ్రద్ధగా చదివి మంచి ఉన్నత స్థాయికి శిఖరానికి ఉన్నతశ్రేణికి వెళ్లాలని ఆశీర్వదిస్తూ అభినందనలు తెలియజేశారు అలాగే తమ వేదం పాఠశాలలో మొత్తం 37 గురుకుల సీట్లు సాధించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్ యాజమాన్యం పాల్గొన్నారు.

సూర్య దినపత్రిక కుటుంబంలో ఒక సభ్యుడైన బాబురావ్ (జర్నలిస్ట్)లోకేశ్వరం మండలంకు సూర్య పత్రిక కుటుంబం తరఫున అభినందనలు తెలిపారు.



## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల ,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులతో స్నేహపూర్వకంగా మెదలాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని మాతాశిశు ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిసెప్షన్, ఆసుపత్రి పరిసరాలను జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి.సుబ్బారాయుడు, ఆర్.ఎం.ఓ. భీష్మతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, రోగులతో



స్నేహపూర్వకంగా మెదలాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకొని సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని, పౌష్టికాహారం తీసుకునేలా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవికాలం అయినందున వడదెబ్బకు గురైె ఆసుపత్రికి వచ్చే వారికి అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,



ఆసుపత్రిలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి సంబంధించిన ప్రతి రికార్డు, ప్రతి రిజిస్టర్ ను ఖచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పునరావస గ్రామాల ప్రజలను కలిసిన శాంతరాం




**కడెం,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మైసంపేట్ రాంపూర్ పునరావాస గ్రామాలను ఎఫ్డిపిటి శాంతారామ్ ఐఎఫ్ఎస్ ,డిఎఫ్ఓ రామ్ కిషన్ యాదవ్,ఎఫ్డిఓ భవాని శంకర్ బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా రీ లొకేషన్ గ్రామానికి తరలి వెళ్తున్న గ్రామస్తులతో




మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన ఇల్లు కాలిచేసి రీ లొకేషన్ ఇళ్లలోకి వెళ్ళాలని కోరారు. అలాగే ఖాళీ చేసిన రాంపూర్,మైసంపేట్ ఇళ్లను డిస్మెంటల్ చేసి వ్యర్థాలను ఒకే చోట వేయాలని సూచించారు. రీ లొకేషన్ కు వెళ్లిన గ్రామస్తులకు అన్ని సౌకర్యాలు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శంకర్,డిఆర్ఓ ప్రకాష్,అటవి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



**నిర్మల్ ఏప్రిల్ 24 సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న అన్నారు. నిర్మల్ లోని కలెక్టరేట్ డీటీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల సరెండర్ బిల్స్ నిలుపుదల చేశారని వాటిని త్వరితగతిన విడుదల చేయాలన్నారు. పాత బిల్లులు కొన్ని రీ జనరేట్ అయినప్పటికీ పెండింగ్లోనే ఉన్నాయన్నారు. అవన్నీ ఆటోమేటిక్ గా రీజనరేట్ అయ్యేలా చూడాలన్నారు.

## కతర్‌లో నిర్మల్ వాసి మృతి..ఇంటికి చేరిన మృతదేహం

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని కొరిటికల్ గ్రామానికి చెందిన గువ్వల రవి(23) సంవత్సరం క్రితం కతర్ దేశానికి ఉపాధి నిమిత్తం వెళ్ళాడు. అక్కడ వారం రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. దీంతో అతడి స్నేహితుల సాయంతో రవి కుటుంబీకులు తెలంగాణ గల్ఫ్ సమితిని ఆశ్రయించి మృతదేహాన్ని గ్రామానికి చేర్చాలని కోరారు. యాజమాన్యంతో మాట్లాడిన అధికారులు బుధవారం మృతదేహాన్ని గ్రామానికి రప్పించారు.



## జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్టాటిక్ సర్వే లైన్స్ టీంలను, ఎక్సపండిచర్ టీం సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వయోవృద్ధులకు, ఓటింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిపోర్టులను సమయానికి పంపాలని అన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కి సంబంధించిన అన్ని సూచనలను బోర్డు రూపంలో ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాపించకుండా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్, నిర్వహణ వంటి అంశాలపై వివరించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. నిఘా, ఎన్నికల బృందాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవో లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, డీఆర్వో భుజంగ్ రావ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పి సి ఈ ఓ గోవింద్, డీఈఓ రవీందర్ రెడ్డి, డిపి ఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**ముధోల్:24ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**



బైంసా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నారాయణరావు పటేల్‌ను ముధోల్ మండల నాయకులు బుధవారం ఎ . ˊ ు న ం గ ా న న్మా ని ం చా రు. ఇటీవల నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణక్క ,మంత్రి సీతక్క హాజరై సభను విజయవంతం చేయడంతో కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగి కిషన్ ,ప్రేమ్ నాథ్ రెడ్డి , ఖలీద్ పటేల్, అజీజ్ ,దిగంబర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన బైంసావాసి సృజన

## బై.పి.సి గ్రూపులో మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 437 మార్కులు

**ముధోల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో బైంసా పట్టణానికి చెందిన గడపాలే సృజన బై.పి.సి గ్రూపులో మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. భైంసా పట్టణ పోలీస్ స్టేషన్‌లో సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గడపాలే అంబాదాస్, సంగీత దంపతుల రెండవ కూతురు గడపాలే సృజన హైదరాబాద్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మియాపూర్ లో విద్యను అభ్యసించారు. రాష్ట్రములో ప్రతిభ సాధించిన సృజనకు కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంశలు అందజేశారు.



# లోకసభ ఎన్నికల కొరకు
# పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాసాజ్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్లో పాల్గొనే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాన్రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, ఈ నెల 25వ తేదీ వరకు జరగనున్న నామినేషన్ల స్వీకరణను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, నామినేషన్ల స్వీకరణ అనంతరం పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల కార్యక్రమాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఆఖరు రోజున రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల లోపల, బయట గోడ గడియారాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. నామినేషన్ల తిరస్కరణ ప్రక్రియలో తిరస్కరణకు సంబంధిత కారణాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరాల స్వీకరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ దాఖలుకు ముందు డెస్క్ వద్ద ప్రీ వెరిఫికేషన్ చేయాలని, నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ,ఫోటోగ్రఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో







సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నమోదు అవుతున్న నామినేషన్లు సెట్ల వారీగా సమాచారం పకడ్బంధీగా నమోదు చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం జరుగుతుందని,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా. చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యచరణపై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు,వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు, క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని తెలిపారు. లోకసభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ రోజున పూర్తిస్థాయిలో ఓటింగ్ జరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యచరణపై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు, క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ప్రజల క్యూ నీడలో ఉండే విధంగా చూడాలని, త్రాగునీరు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, వైద్య సిబ్బంది ప్రతి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాత్రమే తెరువాలని, పోలింగ్ శాతం నివేదికలు సమర్పించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నిర్వహణ కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియతో పాటు పోలింగ్ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీకి చర్యలలో భాగంగా సిబ్బంది నుండి ఫారం 12 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు, 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్దులకు హెూం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను అభ్యర్థులకు, గుర్తింపు పొందిన రాజకీయపార్టీలకు అందించడం జరుగుతుందని, ఈ నెల 25 నుండి ఓటరు స్లిప్పుల పంపిణీకి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారివి, రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి (ఎల్.ఎ., ఆర్ఆర్) డి.చంద్రకళ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగణపతి, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.